క్లుప్తంగా

పంట నమోదు తప్పనిసరి

రాపూరు: రైతులు పంట నమోదును తప్పనిసరిగా చేసుకోవాలని ఏఓ సోమసుందర్ అన్నారు. మండలంలోని వేపినాపి, నెల్లేపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతు సేవా కేంద్రంలో ఈ క్రాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలు

సైదాపురం: రైతులకు అందుబాటులోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఓ హైమావతి అన్నారు. మండలంలోని కలిచేడు, దేవర వేమూరు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న పరిశ్రమ యాజమాన్యం, నాయకులు

ఓజిలి: మండలంలోని అత్తివరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీ నిర్మాణానికి బీజేడీ ఆక్రైడ్స్ పరిశ్రమ యాజమాన్యం చొరవ తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో టీడీపీ నాయకులతో కలసి బుధవారం పరిశ్రమ యాజమాన్యం భూమిపూజ చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురదమయం అవడంతో పిల్లలు కేంద్రంలోకి వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. స్థానిక టీడీపీ నాయకులు అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మించాలని బీజేడీ ఆక్రైడ్స్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన యాజమాన్యం రూ.8 లక్షలు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది, గ్రామస్తులు పరిశ్రమకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి సిబ్బందితో సమీక్ష

ఓజిలి: ప్రతి గ్రామంలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఏపీఓ ఉషారాణి, టీఏలు శ్రీనివాసులు, కృష్ణా పాల్గొన్నారు.

సాగరమాల బాధితుల నిరసన



నిరసన తెలుపుతున్న టిప్పర్ల యజమానులు

కోట: సాగరమాల రోడ్డు నిర్మాణానికి ఫ్లైయాష్ తోలిన టిప్పర్ల యజమానులు బుధవారం విద్యానగర్ సమీపంలో సాగరమాల కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గత తొమ్మిది నెలలుగా మాకు బకాయిలు చెల్లించలేదన్నారు. 15మంది టిప్పర్ల యజమానులకు రూ.1.30కోట్ల వరకు పెండింగ్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సాగరమాల అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్‌ఐ పవన్‌కుమార్ వారితో చర్చించి వివాదం సద్దుమణిగేలా చేశారు. దీంతో వారు నిరసన విరమించారు.

మైనింగ్ పరిశ్రమలపై అవగాహన



గనులను పరిశీలిస్తున్న విద్యార్థులు

సైదాపురం: మండలంలో విస్తారంగా ఉన్న మైకా పరిశ్రమలపై క్షేత్ర స్థాయిలో చెన్నైకి చెందిన ప్రెసిడెన్సీ కాలేజీకి చెందిన ఎంఎస్సీ జియలాజికల్ ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఆ కళాశాల ప్రొఫెసర్ల పర్యవేక్షణలో రామసాగరం, సైదాపురం, ఊటుకూరు, కలిచేడు, అనంతమడుగు గ్రామాల్లో ఉన్న మైకా, ఫల్స్‌ఫర్ క్వార్ట్జ్ గనులను బుధవారం పరిశీలించారు. ఖనిజాలకు సంబంధించి విద్యార్థులకు మైన్స్ యాజమానులు శివరామిరెడ్డి, సురేష్‌రెడ్డి, మాగుంట రాహుల్‌సేన్‌రెడ్డి, మైన్స్ మేనేజర్లు విశ్వం ప్రసాద్ అవగాహన కల్పించారు.

ఉత్తమ ప్రతిభకు అభినందన



హర్షవర్ధన్‌తో హెచ్‌ఎం, పీడీ ఉపాధ్యాయుడు

చిల్లకూరు: పట్టణంలోని జీఎస్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంపై హెచ్‌ఎం మధుసూదన్‌రావు బుధవారం విద్యార్థిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ మ్యాజిక్ బస్ ఫౌండేషన్ కోచ్ లత ఎంతో సహకారం అందించారన్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

సైదాపురం: బైక్ అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దాడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఆవుల కార్తీక్, షామైన్ సమీపంలోని దళితవాడకు చెందిన రంగయ్యలిద్దరు బైక్‌లో సైదాపురం నుంచి స్వగ్రామానికి వెళుతుండగా ఆనంద్ ఫ్యాక్టరీ వద్ద బైక్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వీరిని నెల్లూరు ఆస్పత్రికి తరలించారు.

చిల్లకూరు: గూడూరులో వైఎస్సార్‌కు నేతల నివాళి



చిట్టమూరులో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు



కొత్తగుంటలో కేక్ కట్ చేస్తున్న నేతలు



కోటలో కేక్ కటింగ్



వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యం

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆ పార్టీ శ్రేణులు వాడవాడలా ఘనంగా నిర్వహించాయి. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. కేకులు కట్ చేసి పార్టీ నేతలు, కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు.

- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం
- వాడవాడలా వైఎస్సార్‌కు నివాళి



వెంకటగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు



సూళ్లూరుపేటలో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

వెంకటగిరి రూరల్: వైఎస్సార్ ఆశయ సాధనే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని ఆ పార్టీ నేతలు అన్నారు. వెంకటగిరిలోని పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి నివాసంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, డక్కిలి మండల అధ్యక్షుడు చింతల శ్రీనివాసులరెడ్డి, ఆర్టీఐ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఆరి శంకరయ్య, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కాటూరు రామతులసి, పట్టణ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, వెంకటగిరి రూరల్ అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, నేతలు నాగయ్య, ఎం. వెంకటేశ్వర్లు, రమేష్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, రాజారెడ్డి, కౌన్సిలర్ వహిద, సుబ్బారావు, ఆటంబాకం శ్రీనివాసులు, వలికల కృష్ణయ్య, పేచీరాజ్, అల్లం సాయి, తలపల మల్లికార్జున్, సతీష్, జలగం కామక్షి, తాజ్‌ఉద్దీన్, మల్లెల వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, భాస్కర్, తిరుమల పాల్గొన్నారు.

చిల్లకూరు: గూడూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు బనిగేసాహెబ్ పేటలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఎస్‌కే సుభాన్, నికిల్‌సాయి, రాఘవరెడ్డి, పూర్ణచంద్ర, కాలేషా, వినోద్, చింతల శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు: చిట్టమూరు, కొత్తగుంట గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చిట్టమూరులో బీసీ సెల్ కార్యదర్శి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బీవీ రమణయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కొత్తగుంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, అనుబంధశాఖల నేతలు మాచిరెడ్డి సుధీర్‌రెడ్డి, వాకాటి అశ్విన్‌రెడ్డి, దువ్వూరు లోకేష్‌రెడ్డి, నేతలు రమేష్‌రెడ్డి, కస్తూరయ్య, విజయకుమార్, రమణయ్య, పకీరయ్య, మధు, మణికంఠ, ఎస్.రమణయ్య, మల్లికార్జున్, బందిలి పోలయ్య పాల్గొన్నారు.

కోటలో..

కోట: కోటలో పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోటక్రాస్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. నేతలు షనీల్‌రెడ్డి, రాజారాంరెడ్డి, చెంచు రాఘవరెడ్డి, నాగూర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, రాధాక్రిష్ణారెడ్డి, హరీష్‌రెడ్డి, రమణయ్య, ప్రసాద్‌గౌడ్, సాయిరెడ్డి, శశిరెడ్డి, శ్రీనివాసులు, జగదీష్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: చిల్లకూరులో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. వైఎస్సార్‌సీపీ మేధావులు ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు నందవరం సుబ్బారావు, న్యాయవాది కోకోలు చంద్రశేఖర్, నేతలు ఎల్లంటి సనత్‌కుమార్‌రెడ్డి, శ్రీహరి, శివారెడ్డి, కొట్టు గురనాదం, రవి, రఘు, సాయి, బాలాజీ, ప్రవీణ్, అరుణ్‌బాబు, వెంకటేశ్వర్లు, మాతయ్య, చాన్ పాల్గొన్నారు.

వాకాడులో ..

వాకాడు: స్థానిక అశోక్ స్తంభం కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. నేతలు కొడవలూరు దామోదర్‌రెడ్డి, నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయుడుపేటటౌన్: అన్ని వర్గాల వారికి అండగా పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కామిరెడ్డి రాజారెడ్డి అన్నారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయం సమీపంలో పార్టీ పట్టణ, మండల కన్వీనర్ కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్ యాదవ్ అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఏఎంసీ చైర్మన్ మాజీ తంబిరెడ్డి జనార్దన్ రెడి, పార్టీ మహిళా రాష్ట్ర కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, పెళ్లకూరు ఎంపీపీ పొలంరెడ్డి శేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట : పట్టణంలో పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలోని పెళ్లకూరు, చెంబేడు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయా జెడ్పీటీసీ సభ్యురాళ్లు నన్నం ప్రిస్కిల్లా, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం, నాయకులు కరణం రఘునాయుడు, మునిరాజా, గురవయ్య పాల్గొన్నారు.

డీవీ సత్రంలో

దొరవారిసత్రం : వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అల్లూరు రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

తడలో..

తడ: మండలకేంద్రం తడలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఆర్ముగం ఆధ్వర్యంలో బీఎల్‌పాడు గ్రామం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్ పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: స్థానిక బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పొదర్తి హరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ అరుణారెడ్డి, వైస్ ఎంపీపీ ప్రసాద్‌నాయుడు, మాజీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బట్టా పృథ్వీకుమార్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు ప్రవీణ, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖాదర్‌బాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రా, నాయకులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. నేతలు గండవరం సురేష్‌రెడ్డి, గోగుల తిరుపాల్‌యాదవ్, కళత్తూరు సునీల్‌రెడ్డి, దయాకర్, శరత్‌చంద్ర, బండి రాజేష్ పాల్గొన్నారు.



చిల్లకూరులో కేక్ కట్ చేస్తున్న నేతలు



వాకాడులో వైఎస్సార్‌కు నేతల నివాళి



నాయుడుపేటలో..



సూళ్లూరుపేట పార్టీ కార్యాలయంలో..



తడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



చెంబేడులో జెండా ఆవిష్కరణ



పెళ్లకూరులో వైఎస్సార్‌కు నివాళి



డీవీ సత్రంలో వైఎస్సార్‌కు నివాళి



ఓజిలిలో..

విద్యార్థినుల తల్లిదండ్రుల ఆగ్రహం



శిరసనంబేడు జెడ్పీ హైస్కూల్ ఆవరణాన్ని చీపురులతో శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

పెళ్లకూరు: బడిఈడు పిల్లలంతా పాఠశాలల్లో చేరి క్రమశిక్షణతో చదువుకోవాలన్న లక్ష్యం అటకెక్కి విద్యార్థినులు చీపురు పట్టి పాఠశాల ఆవరణం శుభ్రం చేయడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం శిరసనంబేడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులు కొందరు చీపుర చేతపట్టి పాఠశాల ఆవరణలో చెత్త, చెదారాలను తొలగించడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులకు సిలబస్ రివైజ్ చేయించి, మార్కులు సాధించడంపై ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలి. కానీ అలా కాకుండా విద్యార్థినులచే పనులు చేయించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

786 మందికి చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ట్రస్టీలు

గూడూరురూరల్: పట్టణంలోని ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం 786 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రంజాన్ మాసం పురస్కరించుకుని ట్రస్టు నిర్వాహకులు ముస్లింల ఆరాధన సంఖ్యగా ఉండే 786ను ఎంచుకుని అంతమందికి పట్టణంలోని షాదీ మంజిల్‌లో చీరలు పంపిణీ చేశారు. దర్గా అసోసియేషన్ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, నాసిన భాస్కర్ గౌడ్, రషీద్‌హజరత్, జమాలుల్లా, కడివేటి చంద్రశేఖర్, బాసిత్, షబ్బీర్, అన్వర్‌బాయ్, ఎల్‌వీ సుబ్బయ్య, మహ్మద్‌షరీనా పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డి.ప్రభాకర్‌ను సస్పెండ్ చేస్తూ బుధవారం డీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయుడిపై వచ్చిన వివిధ ఆరోపణలపై రెండు రోజుల కిందట గూడూరు డిప్యూటీ డీఈఓ సనత్ కుమార్‌తో పాటు ఐసీడీఎస్ సీడీపీఓ ఉమామహేశ్వరి, ఎస్‌ఐ ఆదిలక్ష్మి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి దేవయాని పాఠశాలలో విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ముఖ్యంగా నిబంధలకు విరుద్ధంగా పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని ప్రైవేట్ క్లాసుల పేరిట ఇంటికి పిలుచుకోవడం, పాఠశాలలో ఉపాధ్యాయురాలి పట్ల అనుచితంగా వ్యవరిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. విచారణలో అధికారుల నుంచి అందిన నివేదికల ఆధారంగా గణిత ఉపాధ్యాయున్ని స్పసెండ్ చేస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం సురేష్‌బాబుకు ఉత్తర్వులు అందాయి.

హుండీ చోరీకి యత్నం

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని అగ్రహారం పేట వీధిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ యత్నం జరిగింది. బుధవారం తెల్లవారు జామున రెండు గంటల ప్రాంతంలో దొంగలు ఆలయ ముఖద్వారం తాళాలు పగలగొట్టి హుండీలో ఉన్న నగదును చోరీ చేసేందుకు యత్నించారు. కాగా ఇటీవల జనవరి 5వ తేదీన అదే ఆలయంలో ఒక హుండీని పగలకొట్టి చోరీకి పాల్పడ్డారు. తాజాగా బుధవారం తెల్లవారుజామున హుండీ చోరీకి ప్రయత్నించారని ఆలయ నిర్వాహకులు సుబ్బారావు ఈసందర్భంగా తెలిపారు. పోలీసులు ఆలయంలో సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. ముగ్గురు వ్యక్తులు దొంగతనం చేసేందుకు యత్నించి హుండీ పగలకొట్టడానికి వీలు కాకపోవడంతో వదిలేసి వెళ్లినట్లు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేశారు.

నివాళి

పెళ్లకూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి దొడ్లవారిమిట్ట గ్రామానికి చెందిన అంజలి నాగూరయ్య(55) కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారం ఆయన గ్రామానికి వెళ్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగూరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట స్థానికులు ఉన్నారు.

కుక్క దాడిలో గాయపడ్డ బాలికకు పరామర్శ

చిట్టమూరు: కుక్కల దాడిలో గాయపడిన బాలికను బుధవారం ఎంపీడీఓ మనోహర్‌గౌడ్, మండల అధికారులు పరామర్శించారు. అరవపాళెం పంచాయతీలోని దరఖాస్తు గ్రామంలో మంగళవారం వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన చాందిని గూడూరు ఏరియా ఆస్పత్రిలో చికిత్స తీసుకుని ఇంటికి వెళ్లింది. ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లులు, వైద్య సిబ్బంది బాలిక ఇంటికి వెళ్లి పరామర్శించారు.

యువత పోరుకు తరలిన నేతలు



యువత పోరులో గూడూరు యువకులు

చిల్లకూరు: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ల వద్ద చేపట్టిన నిరసనల్లో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో గూడూరు యువకులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు. గూడూరు నుంచి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ సారథ్యంలో యువకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. విద్యార్థి విభాగం నాయకులు నిఖిల్‌సాయి పూర్ణచంద్ర, కనుపూరు జగదీష్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట టౌన్: నెల్లూరు జిల్లా కేంద్రంలో జరిగిన యువత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారథ్యంలో నాయకులు భారీగా తరలివెళ్లారు.

నిర్ణీత సమయాల్లో సస్యరక్షణ



నిమ్మసాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వెంకటగిరి రూరల్: నిమ్మ, మామిడి పంటల్లో నిర్ణీత సమయాల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి దశరథరామిరెడ్డి సూచించారు. పట్టణంలోని కృషివిజ్ఞాన కేంద్రంలో ఉద్యానవశాఖ ఆధ్వర్యంలో వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట ప్రాంతాలకు చెందిన నిమ్మ రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానవనశాఖ అధికారి ఆనంద్, కేవీకే శాస్త్రవేత్తలు తిరుపాల్, ఖందర్‌నాయక్, రాజీవన, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీ పూజ



డక్కిలి: మండలంలోని వెంబులూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో సరస్వతిదేవి చిత్ర పటాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం చెరుకూరి చెన్నయ్య, ఉపాధ్యాయుడు మల్లికార్జునరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ పాయసం సులోచన, గాలి గోపాలయ్య పాల్గొన్నారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

డక్కిలి: కోడిపందేలు ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలోని ఆల్తూరుపాడు గ్రామ శివారు ప్రాంతంలో వెలుగొండ అడవుల్లో కోడి పందేలు ఆడుతున్న స్థావరంపై డక్కిలి ఎస్‌ఐ శివశంకర్ సిబ్బందితో కలిసి బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో కోడిపందేలు ఆడుతున్న ఏడుగురిని, మూడు కోడి పుంజులు, రూ.8,150 నగదు, రెండు బైక్‌లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.